


వ్యవసాయం చేసిన తొలి జీవి చీమ

మనుషుల కంటే 6.6 కోట్ల ఏండ్ల ముందే సేద్యం

అమెరికా పరిశోధకుల అధ్యయనంలో వెల్లడి › 6

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

గురువారం THURSDAY 24.10.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 139 ‖ వెల (Price) రూ.6.50

అష్టమి

గురువారం, సూర్యోదయం: 6-12, సూర్యాస్తమయం: 5-48. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి రాత్రి 1-59 వరకు. నక్షత్రం: పునర్వసు ఉదయం 6-16 వరకు, తదుపరి పుష్యమి. వర్జ్యం: పగలు 2-44 నుంచి సాయంత్రం 4-26 వరకు. రాహుకాలం: పగలు 1-26 నుంచి పగలు 2-53 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-04 నుంచి ఉదయం 10-50 వరకు. అమృతకాలం: రాత్రి 12-53 నుంచి రాత్రి 2-35 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై రామన్నపేటలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ వద్ద గోబ్యాక్ అదానీ అంటూ నిరసన తెలుపుతున్న ప్రజలు

# అదానీ.. గోబ్యాక్!

## ముక్తకంఠంతో నినదించిన రామన్నపేట



జనావాసాల మధ్య కంపెనీ వద్దు: ఎమ్మెల్సీ కోటిరెడ్డి

- 'అంబుజా'కు వ్యతిరేకంగా భారీగా తరలొచ్చిన జనం
- నల్లజెండాలు, బ్యాడ్జీలతో ఫ్యాక్టరీ వద్దంటూ నినాదాలు
- అభిప్రాయాలు వెల్లడించిన 25మంది స్థానికులు
- కంపెనీకి మద్దతుగా కొందరు పెయిడ్ స్థానికేతరులు..
- వారిని గుర్తుపట్టి తరిమికొట్టిన స్థానిక ప్రజలు
- పెద్ద ఎత్తున పోలీసుల మోహరింపు.. పలువురి అరెస్ట్
- బీఆర్‌ఎస్ నేతలను అడుగడుగునా అడ్డుకున్న పోలీసులు
- రెండు గంటల్లోనే ప్రజాభిప్రాయసేకరణ ముగింపు

పెట్టుబడిదారీ వ్యవస్థపై అంతెత్తున లేచే వామపక్షాలు చల్లబడ్డాయి. పోరాటాల మెరుపు తగ్గి ఎరుపు జెండాలు మూలనపడ్డాయి. అదానీపై రణం సాగిస్తున్న రామన్నపేటకు తోడుగా కమ్యునిస్టులు కాలు కదపలేకపోతున్నారు. తమ జీవితాలను ఛిన్నాభిన్నం చేసేందుకు సిద్ధమైన సిమెంట్ ఫ్యాక్టరీ తమ కొద్దంటూ ప్రజలు నెత్తీనోరు బాదుకుని మొత్తుకుంటున్నా 'లెఫ్ట్' చెవికి వినిపించడంలేదు. గ్రామాలకు గ్రామాలనే కబళించేందుకు సిద్ధమైన ఫ్యాక్టరీపై పోరుకు ప్రజలు సిద్ధమైనా 'ఎర్ర' నేతలకు పట్టడం లేదు. ఆ దశలోనే.. మేమున్నామంటూ బీఆర్‌ఎస్ వారికి భరోసా ఇచ్చింది. 'అదానీ.. గో బ్యాక్' అంటూ నినదించింది. బీఆర్‌ఎస్ అండతో రామన్నపేట ఇప్పుడు బెబ్బులిలా తిరగబడుతున్నది. సిమెంట్ ఫ్యాక్టరీ వద్దే వద్దని ప్రజాభిప్రాయ సేకరణలో కుండబద్దలు కొట్టింది. రాజకీయాలకు అతీతంగా తరలివచ్చిన జనం ప్రదర్శన నిర్వహించి, ప్లకార్డులు, నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఆరునూరైనా ఫ్యాక్టరీని అడ్డుకుంటామని తెగేసి చెప్పారు. › 2

# కరెంటు చార్జీల భారం వద్దు



- డిస్కంలను లాభాలు గడించే కంపెనీలుగా చూడొద్దు
- 1200 కోట్లు ప్రభుత్వమే సబ్సిడీ రూపంలో అందించాలి
- ఈఆర్సీ బహిరంగ విచారణలో బీఆర్‌ఎస్ నేత మధుసూదనాచారి
- విద్యుత్తు చార్జీల పెంపు సరికాదన్న పలు రంగాల నిపుణులు



బుధవారం ఈఆర్సీ నిర్వహించిన బహిరంగ విచారణ అనంతరం విలేకరులతో మాట్లాడుతున్న శాసనమండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి, ఎమ్మెల్సీ వాణీదేవి, మాజీ మంత్రి మహమూద్ అలీ

హైదరాబాద్, అక్టోబర్ 23 (నమస్తే తెలంగాణ): విద్యుత్తు చార్జీలను పెంచి.. ప్రజలపై భారం మోపవద్దని శాసనమండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి డిమాండ్ చేశారు. రూ.1200 కోట్ల కోసం ప్రజల నడ్డి విరవడం అవివేకమని అన్నారు. విద్యుత్తు చార్జీల పెంపు ప్రతిపాదనలను విద్యుత్తు నియంత్రణ మండలి నిర్ద్వందంగా తిరస్కరించాలని కోరారు. 2024 -25 నుంచి 2028-29 కాలానికి దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) ప్రతిపాదించిన ఏఆర్ఆర్, వీలింగ్ చార్జీలు, రిటైల్ సరఫరా ధరలు, క్రాస్ సబ్సిడీ సర్‌చార్జీలపై ఈఆర్సీ బుధవారం బహిరంగ విచారణను నిర్వహించింది. ఈ విచారణకు బీఆర్‌ఎస్ పార్టీ తరపున మధుసూదనాచారి, మాజీ హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీలు సురభి వాణీదేవి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు హాజరయ్యారు. విద్యుత్తు సంస్థలను వ్యాపార, లాభాలు గడించే కంపెనీలుగా చూడరాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా › 3వ పేజీలో

# టార్గెట్.. జీపీ లేఔట్లు

## మూసీకి రెండు పక్కలా కిలోమీటర్ దాకా పక్కా!

- చుంగ్ గై తరహాలో మూసీ ఇరువైపులా ఆకాశహర్మ్యాలు
- సియోల్ పర్యటనలో తేల్చిన ఎంపీ, మంత్రులు
- ఆ నమూనా కావాలంటే బఫర్ జోన్ దాటి కూల్చాల్సిందే
- పీపీపీతో ప్రైవేట్ కంపెనీలకు కాంగ్రెస్ సర్కార్ రెడ్‌కార్పెట్

### కూల్చివేతలకు వ్యతిరేకంగా 'బస్తీల జేఏసీ'

- నిర్వాసితులకు అండగా ప్రజా, దళిత సంఘాలు, ముస్లిం అసోసియేషన్స్ కలిసి ఏర్పాటు
- 'మూసీ జన్ ఆందోళన్' పేరిట 'సోషల్' పోస్టులు
- బఫర్ జోన్ వాసులు ఎక్కడికీ కదలరు
- ప్రభుత్వం ఇండ్లను కూల్చితే సహించేది లేదని బస్తీల జాయింట్ యాక్షన్ కమిటీ స్పష్టీకరణ

నెట్టింట్లో మూసీ వాసుల డిమాండ్లు వైరల్ › 5

## అనుమతుల్లేని భవనాలు సీజ్



బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను సీజ్ చేస్తున్న అధికారులు

- పంచాయతీ లేఔట్ల రిజిస్ట్రేషన్లు బ్లాక్ లిస్టులో..!
- గ్రామ పంచాయతీ పరిధుల్లోని లేఔట్లపై నిషేధం
- నిషేధిత జాబితాలో హెచ్‌ఎండీఏ, హుడా లేఔట్లు?
- 3 జిల్లాలలో పరిధిలో విస్తరించిన వేలాది ప్లాట్లు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 23 (నమస్తే తెలంగాణ): కొన్నేండ్ల క్రితమే గ్రామ పంచాయతీ అనుమతులతో వేసిన లేఅవుట్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కన్నేసింది. ఆ లేఅవుట్లలో ప్లాట్ల యజమానులను ముప్పుతిప్పలు పెట్టేలా రిజిస్ట్రేషన్లపై నిషేధం విధించింది. ఆ మేరకు పురపాలక శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో నిషేధించిన జీపీ లేఅవుట్ల జాబితాను రూపొందించారు. ఈ జాబితాలో రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి వరకు పలు మండలాల పరిధిలో విస్తరించిన జీపీ లేఅవుట్లను సర్వే నంబర్లతో సహా పేర్కొనడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజలు మాత్రమే కొనుగోలు చేసే ప్లాట్లను లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు చర్యలకు దిగిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరించిన హెచ్‌ఎండీఏ పరిధిలో వందలాది లే అవుట్లు అనధికారికంగా మారనున్నాయి. జీపీ లే అవుట్లను 22-ఏ (1)(ఈ) ప్రకారం నిషేధిత జాబితాలో చేర్చారు.హెచ్‌ఎండీఏ పరిధిలో ప్రధానమైన రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో సర్వే నంబర్ల వారీగా గ్రామపంచాయతీ లేఅవుట్లపై నిషేధిత జాబితాను రూపొందించారు. ఈ జాబితాలో ప్రధానంగా రంగారెడ్డి జిల్లా పరిధిలోనే 474కు పైగా లేఅవుట్లు › 11వ పేజీలో

## బాలికపై సీఐ లైంగిక వేధింపులు



- కాజీపేట పీఎస్‌లో బాధితుల ఫిర్యాదు › 8
- పోక్సో కేసు నమోదు

## గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు 32% గైర్హాజరు



- 31,403 మంది అభ్యర్థులకు 21,429 మంది హాజరు › 7
- పొడవు ప్రశ్నలతో అభ్యర్థుల ఇబ్బంది

## రెండ్రోజులపాటు వానలు

దూసుకొస్తున్న 'దానా'.. › 7

తీవ్ర తుపానుగా అల్పపీడనం

## మరో కౌలు రైతు ఆత్మహత్య

- పంట పెట్టుబడులకు 6 లక్షల అప్పు
- దిగుబడి రాక.. తీర్చే మార్గం లేక › 8
- పురుగుల మందు తాగి బలవన్మరణం






## 'కులసర్వే' చట్టం ముందు నిలిచేనా?

- సుప్రీం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఇంటింటి సర్వే
- డెడికేటెడ్ కమిషన్‌ను కాదని ప్లానింగ్ శాఖతో గణన
- అడ్డదిడ్డంగా జీవోలు జారీచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- సర్కారు తీరుపై బీసీ మేధావుల్లో అనుమానాలు
- బీహార్, మహారాష్ట్ర అనుభవాలే కారణం › 7
- అక్కడ కులగణన చేపట్టినా అమలుకాని రిజర్వేషన్లు
- తెలంగాణలోనూ అదే పరిస్థితి ఎదురయ్యే అవకాశం

## పథకాలకు ఇంటింటి సర్వేతో లంకె!

- లబ్ధిదారుల ఎంపికకు వినియోగించేలా డాటా సేకరణ
- 55 ప్రశ్నలతో ప్రొఫార్మాను సిద్ధం చేసిన ప్రభుత్వం
- కుటుంబాల ఆదాయ, వ్యయాల లెక్కల సేకరణ
- 90 వేల ఎన్యుమరేటర్లతో కుటుంబాల డాటా సేకరణ
- మొత్తం 3 దశల్లో సర్వే నిర్వహణకు ప్రణాళిక › 11

# ఆ మాటలు నా నోటితో నేను చెప్పలేను



- సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం
- రాతపూర్వకంగా మీ ముందు పెట్టాను
- ఇన్నేండ్ల నా ప్రజాజీవితం, అవార్డులు పరువు, ప్రతిష్ఠలను మంటగలిపారు
- పరువునష్టం కేసులో ప్రజాప్రతినిధుల కోర్టులో బీఆర్‌ఎస్ నేత కేటీఆర్ వాంగ్మూలం
- దాసోజు శ్రవణ్‌కుమార్ సాక్ష్యం నమోదు
- 30న మిగతా సాక్షుల స్టేట్‌మెంట్ రికార్డు

హైదరాబాద్/నాంపల్లి కోర్టులు, అక్టోబర్ 23 (నమస్తే తెలంగాణ): ఇన్నేండ్లు ప్రజాజీవితంలో ఉంటూ కాపాడుకున్న తన పరువు ప్రతిష్ఠలు దెబ్బతీసేలా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తీవ్ర అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆరోపించారు. బాధ్యత గల మంత్రి పదవిలో ఉండి అత్యంత దిగజారుడు వ్యాఖ్యలు చేశారని తెలిపారు. కొండా సురేఖపై దాఖలుచేసిన పరువునష్టం దావాలో కేటీఆర్ బుధవారం ప్రజాప్రతినిధుల కోర్టులో తన వాంగ్మూలం ఇచ్చారు. సుమారు అర్ధగంటపాటు కేటీఆర్ వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసుకున్నది. మంత్రి మాట్లాడిన మాటలు కొన్ని చెప్పలేని విధంగా ఉన్నాయని కేటీఆర్ అన్నారు. వ్యక్తిగతంగా తనకు, పార్టీ ప్రతిష్ఠకు గండికొట్టాలనే ఉద్దేశంతో అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ఆమె తనపై, సాటి మహిళ సమంత మీద ఎలాంటి జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేసిందో.. తన నోటితో › 3వ పేజీలో